


PRGI: APTEL/25/A2478

# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 331 గుంటూరు సోమవారం 17- 08 - 2026 పేజీలు : 4 వెల. 2/-







## తొలి సంతకం నుంచే సంక్షేమం, అభివృద్ధి

# సుపరిపాలనకు అంకితం

స్వర్ణాంధ్ర ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి
అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం
దేశ నిర్మాణంలో వ్యక్తిగత విజయాలూ భాగమే
రెండున్నరేళ్లలో సంక్షేమంపై 1.50 లక్షల కోట్లు,
అభివృద్ధికి రూ.1.34 లక్షల కోట్లు ఖర్చు చేశాం
అప్పుల రీషెడ్యూల్‌తో 8,269 కోట్ల ఆదా
14 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
11 లక్షల ఉద్యోగాలు ఇస్తాం
ఏటా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ: సీఎం



**అమరావతి, ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌ను విధ్వంసం నుంచి వికాసానికి, వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం పయనిస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధన సంకల్పాన్ని 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం అమరావతిలోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగిన 80వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను సీఎం ఎగురవేశారు. అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ ఏర్పాటుచేసిన వేదిక నుంచి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం అంత తేలికగా, ఒక్కరోజులో, ఒక్కరి పోరాటంతో రాలేదని; దశాబ్దాల కృషి, ఎందరో మహనీయుల బలిదానం, అమరవీరుల ప్రాణత్యాగంతో సాకారమైందన్నారు. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నంబర్ 1గా చేసే లక్ష్యంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. హక్కులను, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయగలమనేది ప్రతి ఒక్కరం ఆలోచించాలని కోరారు. అనుకున్న లక్ష్యం సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగమేనని స్పష్టం చేశారు. దేశానికి బలమైన రాష్ట్రంగా ఏపీ ఎదగాలని ఆకాంక్షించారు. ”గత పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ఐదేళ్లు చీకటి రోజులు చూశాం. గత పాలకుల అహంకారం, అసమర్థత, అవినీతి, అరాచకంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది.

కూటమి అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను తీసుకున్నాం. రెండేళ్లలో ఏపీని నిలబెట్టాం. తొలి సంతకం నుంచే...సంక్షేమానికి, అభివృద్ధికి, సుపరిపాలనకు అసలైన అర్థం చెప్పాం. 26 నెలల్లోనే ప్రజలకు మార్పు కనిపించేలా చేశాం. విధ్వంసం నుంచి వికాసం వైపు...సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు... అనిశ్చితి నుంచి ఆత్మవిశ్వాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం” అని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ..ఇదే మన లక్ష్యమని నిర్దేశించారు. దీనికోసం 10 సూత్రాలు రూపొందించుకున్నామని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని వివరించారు. “పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్‌ప్లాంట్, రైల్వే జోన్, అంతర్జాతీయ పెట్టుబడులు.. ఇలా అన్నింటిలోనూ కేంద్రం సహకారం అందిస్తోంది. అన్ని వ్యవస్థల్ని గాడిలో పెట్టడంతో నేడు వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగింది. గత పాలకులు చేసినఅప్పులను రీషెడ్యూల్ చేసి వడ్డీభారం తగ్గించగలిగాం. ఇప్పటి వరకు రూ.8,269 కోట్లు ఆదా అయ్యేలా చర్యలు చేపట్టాం. 26 నెలల్లో 1.50లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.34 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. పేదల జీవన ప్రమాణాల్ని పెంచేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం” అని సీఎం తెలిపారు.

## వందేమాతరం

### ఆలాపనపై వివాదం..



**ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం ఆలాపనను ఎంపీ సోనియా గాంధీ అడ్డుకున్నారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం కర్ణాటకలోని బీజేపీ నేతలు సీనియర్ నేత సోనియా గాంధీపై ఫిర్యాదు చేశారు. ఉర్వా పోలీస్ స్టేషన్‌లో కంప్లెయింట్ ఇచ్చారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతల తీరు జాతీయ గేయాన్ని అవమానించినట్టుగా ఉందని బీజేపీ ఆరోపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపన సందర్భంగా ఖర్గే, సోనియా గాంధీలు అసౌకర్యంగా ఉన్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు దురదృష్టకరమని బీజేపీ నేత షహనవాజ్ హుస్సేన్ అన్నారు. గేయ ఆలాపనకు అడ్డుపడే ప్రయత్నం జరిగినట్టు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం కావాలనే జాతీయ గేయాన్ని అవమానించిందని ఢిల్లీ మంత్రి కపిల్ మిశ్రా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హసీనాను అప్పగిస్తేనే బంగ్లాదేశ్ ప్రధాని భారత్ పర్యటన



**ఢాకా, ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించే వరకు బంగ్లాదేశ్ నూతన ప్రధాని తారిఖ్ రెహ్మాన్ భారతదేశంలో పర్యటించే ప్రసక్తి లేదని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పర్యటనకు అనుకూలమైన వాతావరణం ఏర్పడాలంటే హసీనా డిపాజిషన్ లేదా అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని బంగ్లాదేశ్ తేల్చిచెప్పింది. 2024లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ విడిచి షేక్ హసీనా భారత్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. అనంతరం ఆమెపై తన హయాంలో బంగ్లాదేశ్ లో ప్రజలు, విద్యార్థుల పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించారనే నేరారోపణలు రుజువై మరణశిక్ష పడింది. దీంతో ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ భారత్‌ను కోరుతోంది.

## ఏనుగుల సంచారం..

### ప్రజలను అప్రమత్తం చేయండి: పవన్ కల్యాణ్



**చిత్తూరు జిల్లా, ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చిత్తూరు

02

# వైసీపీ తీరుపై

### బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ధ్వజం

**విశాఖపట్నం, ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహార శైలిపై, అసెంబ్లీని బహిష్కరిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యే తీరుపై బీజేపీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌ను ఎవరో పక్కత్రోవ పట్టిస్తున్నారని, అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చొని కలలు కనవద్దని హితవు పలికారు. విశాఖలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..



శాసనసభకు హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలకు రానున్న 2029 ఎన్నికలలో ప్రజలు ఎలా ఓటు వేస్తారని ప్రశ్నించారు.

## రైతు ఆర్థిక భద్రతే లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఆగష్టు 16, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎల్‌నినో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, రైతు ఆర్థిక భద్రతే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు పంటల బీమా ద్వారా మరింత ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఖరీఫ్--2026లో ఇప్పటివరకు పంటల బీమా కోసం 35.17 లక్షల నమోదు దరఖాస్తులు రావడం రైతుల్లో బీమాపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ఖరీఫ్‌తో పోలిస్తే ఈసారి బీమా నమోదులో సుమారు 80 శాతం వృద్ధి నమోదైందని, ముఖ్యంగా రుణాలు తీసుకుని

02

## కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్.. నాది సోషల్ జస్టిస్: సీఎం రేవంత్ రెడ్డి

**హనుమకొండ, ఆగస్టు 16:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ పార్టీ రాజకీయ వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రతిపక్షాల విమర్శలను తీవ్రంగా తిప్పికొట్టారు. ‘వెయ్యిమంది కేసీఆర్‌లు ఏకమై వచ్చినా తనను ఏమీ చేయలేరని’ అని సీఎం వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన కేవలం తన కుటుంబ శ్రేయస్సుకు సంబంధించిన ‘ఫ్యామిలీ జస్టిస్’ అయితే, తమ కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే ‘సోషల్ జస్టిస్’ అని స్పష్టం చేశారు. గత ఉద్యమకాలాన్ని గుర్తుచేస్తూ.. ‘అగ్గిపెట్టె అఘోరా రావు పెట్రోల్ పోసుకుని విద్యార్థులను రెచ్చగొట్టాడు.




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## ఏనుగుల సంచారం.. ప్రజలను అప్రమత్తం చేయండి: పవన్ కల్యాణ్

జిల్లాల్లోని చంద్రగిరి సమీప ప్రాంతాల్లో ఏనుగుల సంచారం నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్సంబంధిత అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు డ్రోన్లను వినియోగించాలని, అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ గస్తీని మరింత పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏనుగులు సంచరించే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకోసం రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు కనిపించిన వెంటనే సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు.అటవీశాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బృందాలను మోహరించి ఏనుగుల కదలికలను పర్యవేక్షించాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు ఇచ్చారు. ఏనుగులను రెచ్చగొట్టకుండా, వాటికి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. చంద్రగిరి పరిసర గ్రామాల్లో ఏనుగుల సంచారంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏనుగులు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు.

## రైతు ఆర్థిక భద్రతే లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు

రైతులు బీమా పరిధిలోకి రావడం గణనీయంగా పెరిగిందని చెప్పారు.గతంలో రుణాలు తీసుకోని రైతుల నమోదు సుమారు 2 లక్షలు ఉండగా, ఖరీఫ్--2026లో అది ఏకంగా 20.35 లక్షలకు చేరడం ద్వారా బీమా పథకం గ్రామీణ స్థాయిలో ఎంత విస్తృతంగా చేరిందో స్పష్టమవుతోందన్నారు. పంట నష్టపోయిన సమయంలో రైతు కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా, తిరిగి సాగు ప్రారంభించేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే బీమా పథకం ఉద్దేశమని మంత్రి వివరించారు.

## గుర్తు తెలియని మృతదేహం



**చీరాల ఆగస్టు 16 (క్రైమ్ కౌంటర్)**: చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది. చీరాల నుంచి కారంచేడు వెళ్లే రహదారిలో లారీ యూనియన్ కార్యాలయం ఎదురుగా, బ్రిడ్జి పక్కన రామారావు చెరువు గట్టు మీదకు వెళ్లే మార్గం వద్ద మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే, అతని కుటుంబ సభ్యులు, బంధువులు లేదా స్నేహితులకు సమాచారం తెలిసి ఉంటే వెంటనే చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

సమాచారం కోసం:
చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్
సీఐ ఫోన్: 91211 02142

మృతుడి గుర్తింపునకు ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మీ సమాచారం ఒక కుటుంబానికి తమ ఆత్మీయుడి ఆచూకీ తెలియజేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

## వీరయ్యనగర్‌లో 'రెండేళ్ల నమ్మకం.. సంక్షేమం.. అభివృద్ధి' కార్యక్రమం



**చీరాల ఆగస్టు 16 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండలం తోటవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వీరయ్యనగర్ 38వ బూత్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'రెండేళ్ల నమ్మకం.. సంక్షేమం.. అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, మండల కార్యదర్శులు సలగల యెహోషువ, బూదాటి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నాదెండ్ల సురేష్, అవ్వారు గురునాథం, కూరపాటి మాధవ, తుమాటి యోనా, రుద్రపాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో దాడులు, ప్రతిదాడులు సరైన విధానం కాదు

### -న్యాయవాది గద్దల చిన్న కోటయ్యను పరామర్శించిన న్యాయవాదులు, నాయకులు.





ప్రజాస్వామ్యంలో దాడులు, ప్రతి దాడులు సరైన విధానం కాదని న్యాయవాది గద్దల చిన్న కోటేశ్వరరావు పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల చిన్న కోటయ్య పై దాడి జరిగిన విషయం తెలుసుకున్న వారు ఆదివారం సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. చిన్న కోటయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా అభిప్రాయ, రాజకీయ విభేదాలు, వ్యక్తిగత వివాదాలు ఉంటే వాటిని చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలే తప్ప "దాడికి దాడి.. ప్రతిదాడి ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదు. న్యాయం కావాలంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి. సమస్యకు పరిష్కారం చట్ట పరిధిలో నే ఉందని వారు అభిప్రాయపడ్డారు. దాడి పై పోలీస్ లు నిష్పక్షపాతంగా విచారించి బాధితునికి న్యాయం చేయాలని వారు కోరారు. న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, మాదంశెట్టి వేదాద్రి తదితరులున్నారు.

# దేశభక్తి గేయాలకు నృత్య ప్రదర్శన చేసే దేశభక్తిని చాటుకున్న సండే స్కూల్ విద్యార్థులు





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .** పల్నాడు జిల్లా,దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలోని ఏఈయ ఎల్ సి చర్చిలో పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం మరియమ్మ ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 15 న 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం
సండే స్కూల్ పిల్లలు మరియు విద్యార్థులచే మూడు రంగులు జెండా వస్త్రధారణ ధరించి మరియు ఫ్లాగ్స్ చేత పట్టుకొని దేశభక్తి గేయాలకు నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడుజిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి,ఐక్యతకు పాటుపడాలని 1947 ఆగస్టు15న దేశానికి స్వాతంత్రం వచ్చిందని అనేకమంది మహనీయులు వీరుల చేసిన త్యాగల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని దేశానికి అయితే స్వాతంత్రం వచ్చింది కానీ బడుగు బలహీన వర్గాల వారికి స్వాతంత్ర్యం రాలేదు అని ఎప్పుడైతే సమాజంలో సామాజిక,ఆర్థిక అసమానతలు తొలగిపోతాయో, సమాజంలో అంటరానితనం కుల నిర్మూలన జరిగినప్పుడే వారికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యార్థుల గురించి చదువు,పోరాడు, సంఘటితం అవ్వాలనిచెప్పటం జరిగిందని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆ విషయాలను అలవర్చుకోవాలని, స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ గుంటూరు సినడ్ పల్నాడు ఫీల్డ్ ఎక్స్ బిషప్,ముటుకూరు ఏఈఎల్ సి చర్చి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం, మరియమ్మ,చర్చి డెలిగేట్ మాచర్ల యేసయ్య,ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి,మాచర్ల సామేలు,పులిమెల అచ్చయ్య(సిద్దు)సంఘ పెద్దలు మాచర్ల మైఖేల్,మాట్లాడి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘం యూత్,స్త్రీలు సమాజం,సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల కాపునాడు సమావేశంలో పాల్గొన్న పోలిశెట్టి





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఆదివారం విజయవాడలో కాపునాడు మరియు కాపు జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల కాపు సంఘాల ప్రతినిధుల సమావేశంలో పల్నాడు జిల్లా కాపునాడు అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాపునాడు ప్రతినిధులులక్ష్మీశెట్టి పార్థసారథి, వెంగిశెట్టి వెంకటేశ్వర్రావు, పసుపులేటి ఆంజనేయులు,నీలం రామారావు, యలమాల ఏడుకొండలు,పగడాల శ్రీనివాసరావు,కాసా శ్రీనివాసరావు, బట్రంశెట్టి సులోచన, అంబటి రేణుక, మల్లెపూల దుర్గాకుమారి, చింతా నాగరాజు, ఉల్లి రామకోటేశ్వరరావు, రాధాకృష్ణ రుద్రగడ సాయి,పెద్ది వెంకటేశ్వరరావు,గండ్ల వెంకటసుబ్బయ్య,కోవూరి నరసింహారావు,ముద్ద మంగయ్య , బైసా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిగూడెంలో డంపింగ్ యార్డ్ నిర్మించవద్దు

**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్):** అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 326లో (స్మశాన వాటిక పక్కన) చౌటుప్పల్ మున్సిపాలిటీ చెత్త నిల్వ కోసం చేపడుతున్న డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయానికి భారీ ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు.?జనవాసాలు, పాఠశాలలకు కనీసం 2 కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రం అందజేశారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ... ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్‌ను ఇతర ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సుర్వి సత్తయ్య గౌడ్, పర్ని శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల సెట్టయ్య గౌడ్, భీమగోని మల్లేశం గౌడ్, కాకులారం సంజీవరెడ్డి, బత్తుల అనూష, దొడ్ల అండాలు, రాపోలు రేణుక, పాల్గొన్నారు.

# ఎన్‌పీఆర్ విద్యా నెక్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చీరాల, ఆగస్టు 16 (క్రైమ్ కౌంటర్):** స్థానిక సాల్మన్ సెంటర్, పోలేరమ్మ ఆలయం సమీపంలోని ఎన్‌పీఆర్ విద్యా నెక్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఎన్. ప్రకాశరావు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది సమరయోధులు చేసిన త్యాగాలను ఆయన గుర్తుచేశారు. భగత్‌సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, మహాత్మాగాంధీ తదితరులు దేశ స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. సమరయోధుల ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సుందరబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులు ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. దేశం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.
అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికలతో అలరించారు. ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు ప్రదర్శించిన మానవ పిరమిడ్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.కె. సుభాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

# మోటివేషన్ క్యాంప్ లో పాల్గొన్న ముంతాజ్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు గ్రామం లో ఎంబ్రా సింగ్ కమ్యూనిటీ జియో నేషనల్ వైడ్ కాంపైన్. అల్లాహ్ మానవులను ఏస్వభావం ఆధారంగా సృష్టించాడు దానిపై స్థిరంగా ఎలా ఉండాలి అనే అంశంపై గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జి ఐ ఓ మదర్సా అల్ఫల లో మోటివేషన్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు మహిళా నేత షేక్ ముంతాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లాం మహిళల హక్కులు బాధ్యతలు, ఆధునిక యుగంలో నేటి మహిళలు ఒత్తిడిని ఎలా తట్టుకొ వాలి, ఆదర్శ కుటుంబం ఎలా ఉండాలి, నైతికపరమైన జీవితానికి కావలసినవి ఏమిటి, లక్ష్యసాధన కోసం ఏం చేయాలి, తల్లిగా చెల్లిగా ఆదర్శవంతంగా ఎలా ఉండాలి, అనే అంశాలు గురించి చర్చించారు. పెద్దలు షేక్ ఖాసింఖాన్ ఆయేషా, జహీదా టీచర్, మరియు యూనిట్ ప్రెసిడెంట్ ఫరహానా, యూనిట్ సెక్రటరీ జహీరాబిన్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను దీవించిన ఎమ్మెల్యే ప్రవీణ్ దంపతులు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఆదివారం తమ బంధువులు పెదపరిమి గ్రామ నాయకులు శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులకు తమ ఆశీర్వాదాలు అందించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన సతీమణి భాష్యం లావణ్య .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు





**చీరాల, ఆగస్టు 16 (క్రైమ్ కౌంటర్):** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. కొత్తపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని దండుబాట రోడ్ భవానిపురంలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.10 లక్షల నిధులతో నిర్మించిన పైపులైన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం దండుబాట స్వర్ణ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు. చీరాల నియోజకవర్గంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించేలా చర్యలు చేపట్టామని చెప్పారు. జలజీవన్ మిషన్ మొదటి విడతలో నియోజకవర్గానికి రూ.38 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఆయా ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ప్రతి ఇంటికి ఉచితంగా తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు.

# దుర్గిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన. దుర్గి ఎస్ ఐ బత్తుల గోపాల్.





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .** పల్నాడు జిల్లా,దుర్గి సత్యసాయి మందిరంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింగి.శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని దుర్గి ఎస్ ఐ బత్తుల గోపాల్ ప్రారంభించారు.మొత్తం 240 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 130 మందికి శక్లాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి వారిని శస్త్ర చికిత్స కి ఎంపిక చేశారు.వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# అడిగోప్పల గ్రామంలో అచ్చు బొమ్మ జూదంపై దుర్గి పోలీసుల దాడి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .**పల్నాడు జిల్లా,దుర్గి మండలం,అడిగొప్పుల గ్రామంలో దుర్గి ఎస్.ఐ.బి.గోపాల్ కు ముందుగా అందిన విశ్వసనీయ సమాచార మేరకు గ్రామంలోని ఎస్సీ కాలనీలో అచ్చు బొమ్మ జూదం ఆడుతున్న ప్రదేశంపై దుర్గి పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో జూదం ఆడుతున్న వారిలో ఇద్దరిని పోలీసులు పట్టుకోగా,మరికొందరు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు.పట్టుబడిన వారి వద్ద నుండి రూ.400/– నగదును జూదం సొమ్ముగా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై దుర్గి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జూదం,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని దుర్గి ఎస్.ఐ.బి.గోపాల్ తెలిపారు.

# మంచినీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి: పరమేశ్వర్ రెడ్డి

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఈడీ పంకజకు వినతి



**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీరు, డ్రైనేజీ, వర్షపు నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, పనులను సకాలంలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి, నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులతో కలిసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజను కలిసి వినతిపత్రం అందజేశారు. మంచినీటి సరఫరా, సీవరేజ్ వ్యవస్థ, వర్షపు నీటి తరలింపునకు అవసరమైన పైప్‌లైన్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.
దీనిపై ఈడీ పంకజ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈడీ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన సమస్యలు ఉప్పల్ లక్ష్మీనారాయణ కాలనీ: ట్రంక్ సీవర్ లైన్‌కు అనుసంధానించేందుకు సీవరేజ్ లైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చడం.ఉప్పల్ సాయిబాబా కాలనీ: సీవరేజ్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదన.హనుమాన్ నగర్: సీవరేజ్ లైన్ సమస్య, నీటి కాలుష్య సమస్యను పరిష్కరించడంతో పాటు మ్యాన్‌హోల్స్‌కు ప్లాస్టరింగ్ చేయడం.
రామంతాపూర్ శ్రీనివాసపురం: నీటి సరఫరా వాల్వ్ మార్పు, స్ట్రీట్ నంబర్లు 3, 4లో సీవరేజ్ లైన్ల మార్పు, వర్షపు నీటి సంరక్షణ గుంతల ఏర్పాటు.
రామంతాపూర్ గోఖలే నగర్: నీటి కాలుష్యాన్ని నివారించేందుకు కొత్త నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు.రామంతాపూర్ శ్రీనగర్ కాలనీ: సీవరేజ్ లైన్ల మార్పునకు సంబంధించిన సవరించిన అంచనాలు. మల్లాపూర్, ఓల్డ్ మల్లాపూర్: నోమా ఫంక్షన్ హాల్ ఎదురుగా సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్య పరిష్కారం.
రామంతాపూర్ బాలకృష్ణ నగర్: కొత్త సీవరేజ్ లైన్లకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను పరిష్కరించడం. ఈ పనులకు సుమారు రూ.40 లక్షల అంచనా వ్యయం.రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్: స్ట్రీట్ నంబర్ 20లో సీవరేజ్ సమస్యను పరిశీలించి పరిష్కరించడం.రామంతాపూర్ాణ=వీ ఆసుపత్రి ప్రాంతం: కొత్తగా వేసిన రోడ్లపై సీవరేజ్ మ్యాన్‌హోల్స్‌ను పైకి ఎత్తేందుకు సంబంధించిన ప్రతిపాదనను జు–ాటటఱఎవలో పరిష్కరించడం.ఉప్పల్ విజయపురి కాలనీ: కొత్త నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు.మల్లాపూర్ పిట్టల బస్తీ: నీటి సరఫరా జంక్షన్‌ను 300 మి.మీ.

# గొల్లగూడలో 552 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ..

**రూ.2 వేల కోట్లతో నల్గొండ పట్టణాభివృద్ధి..**
**రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్..**
**లబ్ధిదారులకు రూ.10 వేల చొప్పున సొంత నిధుల సహాయం: మంత్రి కోమటిరెడ్డి..**





**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్):** పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం నల్గొండలోని గొల్లగూడ ప్రాంతంలో రూ.36 కోట్ల వ్యయంతో ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన 552 డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి ప్రారంభించారు. లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించి, ఇంటి కేటాయింపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు...గృహప్రవేశం చేసిన 552 కుటుంబాలకు వారి ఇంటి అవసరాల నిమిత్తం తన సొంత నిధుల నుంచి ప్రతి కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లకు మరమ్మతులు చేయించి, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలను కల్పించామన్నారు. ఈ సముదాయంలో ప్రజలకు అందుబాటులో రేషన్ షాపు, సూపర్ బజార్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నల్గొండ పట్టణాన్ని రూ.2,000 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, మిగిలిన నిధులతో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి వసతులు కల్పిస్తామని, రాబోయే రెండున్నర ఏళ్లలో ఈ పనులన్నీ పూర్తి

# మాచర్లలో సీనియర్ న్యాయవాధి మృతి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ మాచెర్ల: నోముల నరసయ్య** మాచర్ల లోని సీనియర్ న్యాయవాది కేళశీ శ్రీనివాసరావు అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పట్టణం లోని సొసైటీ కాలనీలోని శ్రీనివాసరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.బార్ అసోసియేషన్ సభ్యులు,పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు నివాళులు అర్పించారు.

# మున్నా వారి ఓణి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన యాగంటి మల్లికార్జునరావు



**మాచర్ల క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి.నోముల నర్సయ్య.**పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణం మానుకొండ కళ్యాణ మండపం నందు మున్నా వారి ఓణి మరియు ధోతి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జునరావు గారు చిన్నారులు మహి వర్షిత గౌతమ్ కృష్ణలను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారులకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ

**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి శనివారం నుంచి శ్రావణ శుద్ధ చతుర్దశి బుధవారం వరకు 22ఆగస్టు 2026 నుండి 26 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 22వ తేదీ శనివారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును.23 వ తేదీ ఆదివారం గరుడ హోమం

24వ తేదీ సోమవారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 25వ తేదీ మంగళవారం సుదర్శన హోమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు.




26వ తేదీ బుధవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు.

ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ , రాందాస్ సంతోష్ మాజీ సభ్యులు హేమంత్ కుమార్ ,గణేష్ (కన్నా)రవీంద్ర రెడ్డి, భక్తులు జి వి గాంధీ, కృష్ణ రెడ్డి, జీడి సంపత్, ఎస్ రాజు, వెంకటా చారి, సూర్య కుమారి , రమేష్,శారద ,తదితరులు పాల్గొన్నారు.

గరుడ హోమం ఈ ఆలయంలో చాలా విశేషం సంతానం లేని వారు ఇక్కడ గరుడ హోమం పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది. కళ్యాణోత్సవం సేవా ఎంతో ప్రత్యేకతసంతరించుకున్నది ,కావునా భక్తులందరూ బ్రహ్మోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

# మాచర్లలో క్రికెట్ జాతరకు రంగం సిద్ధం.



**మాచర్ల క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి.నోముల నర్సయ్య.**పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక మాచర్ల ప్రీమియర్ లీగ్ కు సర్వం సిద్ధమవుతోంది.ఐపీఎల్ తరహాలో ఆటగాళ్లను జట్ల యాజమాన్యాలు పోటీపడి కొనుగోలు చేసే విధంగా నిన్న నర్రిశెట్టి కళ్యాణ మండపంలో ప్లేయర్స్ ఆక్షన్ ఉత్సాహభరితంగా జరిగింది.ఆటగాళ్ల ఎంపికలో పోటాపోటీ వాతావరణం నెలకొనగా యువ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది.మాచర్ల నియోజకవర్గ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి మంచి వేదిక కల్పించాలనే లక్ష్యంతో మండవ రవి ఆధ్వర్యంలోని మండవ చారిటబుల్ట్రస్ట్ చేపడుతున్న ఈ క్రికెట్ లీగ్‌పై పట్టణ ప్రజల్లో ఇప్పటికే ఆసక్తి నెలకొందిస్థానిక ప్రతిభకు పెద్దపీట యువతకు సరికొత్త వేదిక మాచర్లలో త్వరలోనే క్రికెట్ సందడి సిద్ధం కాబోతుంది.

# సీఎంఆర్ ఐటీలో ఘనంగా 22వ ఓరియంటేషన్ డే






**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్):**కండ్లకోయలోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీఎంఆర్ఐటీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం 22వ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఐటీలో చదివిన పలువురు విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కొత్త విద్యార్థులు నాలుగేళ్లలో మంచి ప్లేస్‌మెంట్స్ సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ ఏఐదేనని, విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పట్టు సాధించాలనిసూచించారు. విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

సీఎంఆర్ గ్రూప్ సెక్రటరీ డా. గోపాల్ రెడ్డిమాట్లాడుతూ తల్లిదండ్రులు నెలకోసారి కళాశాలకు వచ్చి పిల్లల అటెండెన్స్, అకడమిక్ పనితీరునుతెలుసుకోవాలని సూచించారు. సీఈఓ అభినవ్ రెడ్డివిద్యార్థులు వినూత్న ఆలోచనలతో స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని అన్నారు. అతిథులు ప్రతిష్య శర్మ, ప్రతుష్ మేతఇన్వెస్కో ఇండియా హెచ్ఆర్ హెడ్ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సీఎంఆర్ఐటీ డైరెక్టర్ డా. జంగారెడ్డి కష్టపడి పనిచేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, తల్లిదండ్రులు పిల్లలను సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలని అన్నారు.ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ హెచ్ఓడీ డా. రాధాకృష్ణ రెడ్డి విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఆస్పత్రిలో కరెంటు కష్టాలు....

**ఆగష్టు 16, క్రైమ్ కౌంటర్ న్యూస్)** కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు, వైద్యులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. జనరేటర్ పనిచేయకపోవడంతో కొన్ని చోట్ల టార్చ్‌లైట్లు, సెల్‌ఫోన్ ఫ్లాష్‌ల వెలుగులో వైద్యం అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అత్యవసర వైద్య సేవలకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించి, పనిచేసే జనరేటర్‌తో పాటు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత నరేందర్‌యాదవ్, ఎం.డి. అల్లావుద్దీన్ పటేల్, మమత, సంతోష్, అనిల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 245 ప్రకాశం, సోమవారం 17- 08 - 2026 పేజీలు : 4 వెల. 2








## పట్టిబోయిన వారి నాగర్పమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**పామూరు, ఆగస్టు 16, క్రైం కౌంటర్** ప్రసిద్ధి చెందిన కులదేవత నాగర్పమ్మ విగ్రహ ప్రతిష్ట జరిపి 41 వ రోజు అయిన సందర్భంగా ఆదివారం గొల్లపల్లిలోని నాగర్పమ్మ దేవస్థానంలో పట్టిబోయిన వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పట్టిబోయిన డాక్టర్ మహేష్ కుటుంబ సభ్యులు, పీకే రావు కుటుంబ సభ్యులు, పట్టి బోయిన మాల కొండయ్య కుటుంబ సభ్యులు, నరసింహారావు కుటుంబ సభ్యులు, లక్ష్మీ నరసింహారావు కుటుంబ సభ్యులు, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, మహేష్ రావు కుటుంబ సభ్యులు, శివరామకృష్ణ కుటుంబ సభ్యులు, పుల్లారావు కుటుంబ సభ్యులు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, కొండలరావు కుటుంబ సభ్యులు, మధుసూధన రావు కుటుంబ సభ్యులు, డబ్బు కొట్టు శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, జంగిటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ పుల్లయ్య, మానం నరసింహారావు, వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, నాగర్పమ్మ భక్తులు భారీ సంఖ్యలో నాగర్పమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందికి విశ్రాంతి భవనం




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** ఆర్టీసీ డిపో గ్యారేజీ ఆవరణంలో డైవర్లు, కండక్టర్లు, తదితరులకు విశ్రాంతి గదిని సిబ్బంది సహకారంతో నిర్మించారు. మంచాలు, ఫ్యానులు, బాత్ రూమ్స్ తదితర వాటిని వసతులను కల్పించారు. భవనం ముందు వివిధ రకాల మొక్కలను నాటారు ప్రతిరోజు మొక్కలకు నీరుని పెట్టి వాటికి సంరక్షణ చర్యలను తీసుకుంటామని డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## పాత్రికేయుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**,పట్టణంలో మీడియా భవన్ నిర్మాణానికికలెక్టర్ హిమాన్షు శుక్ల,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈసమావేశంలోఅధికారులు,ప్రజాప్రతినిధులు.కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పాత్రికేయులు , ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన దివి రవీంద్రనాథ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,మండలం , లోని మహాదేవపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి తిరుణాళ్ళ సందర్భంగా అంకమ్మ తల్లి ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను దివి రవీంద్రనాథ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు సీనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎడ్ల జతకురూ 80 వేల రూపాయలు , జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎడ్లజతకు రూ30 వేల రూపాయల నగదును బహుమతి గా అందజేస్తానని నిర్వాహకులకు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ ను శాలువాతో సత్కరించి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుళ్ళా సుధాకర్ , గుళ్ళా శ్రీనివాసరావు , గుళ్ళా రమణయ్య , గుళ్ళా నరసింహారావు , దామా పున్నయ్య , ఓరుగంటి శివరామయ్య , బండి వెంకటేశ్వర్లు , దామా కొండలరావు , ఓరుగంటి రమణయ్య , చిట్టాబత్తిన హరికృష్ణ , తలపనేని నరశింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న నాగరాజు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగాఒంగోలు పేరెడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివ డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందుకున్న ఆది ఆంధ్రకాలనీ ఉద్యోగ మిత్రులు ఎండ్లూరి నాగరాజుకు ఏఐఎస్ఎఫ్,ఆది ఆంధ్రకాలనీ వాసులు అభినందనలను తెలియజేశారు.

## మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సిఐ శ్రీహరి



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు పేరెడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివ డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందుకున్న సిఐ వై.శ్రీహరికు అభినందనలను పలువురు తెలియజేశారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన హ్యూమన్ రైట్స్ నాయకులు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు పేరెడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివ డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందుకున్న ఆది ఆంధ్రకాలనీ ఉద్యోగ మిత్రులు ఎండ్లూరి నాగరాజుకు ఏఐఎస్ఎఫ్,ఆది ఆంధ్రకాలనీ వాసులు అభినందనలను తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకుడు తిరుపతయ్యకు పరామర్శ



**కావలి క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,** మండలములోనితుమ్మలపెంట పంచాయతీ రాముడు పల్లిపాలేనికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పాడి తిరుపతి వెంకయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన కావలి పట్టణంలోని కందుకూరి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి తిరుపతి వెంకయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం తిరుపతయ్యతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులనుపరామర్శించారు"తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటుంది. తిరుపతయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. పార్టీ తరఫున అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు.

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** రామన్నపేట సీనియర్ పాత్రికేయులు ఎం.డి. ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని రామన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఇబ్రహీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ఇబ్రహీం పాత్రికేయ రంగంలో విశేష కృషి చేశారని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పం చెన్నకేశ్వర్, భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, జీనుకల శ్రీను, లవణం ఉపేందర్, బత్తుల గణేష్, నోముల శంకర్, కైరంకొండ సంతోష్, సంగిశెట్టి పాండు, వీరమల్ల రమేష్ పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీల నాయకులు కూనూరి సాయికుమార్, నకిరేకంటి మొగులయ్య, పోచబోయిన మల్లేశం, బందెల రాములు, సాల్వర్ అశోక్, ఎం.డి. జమీరుద్దీన్, ఎం.డి. అక్రమ్, మొటే రమేష్, బొడ్డు సురేందర్, కందుల విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.హన్మంతు, బొడ్డుపల్లి లింగయ్య, ఇన్నాయత్ బైగ్, పల్లపు రవి, దావునూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## లచ్చన్న జీవితం ఆదర్శప్రాయం: దేవినేని ఉమా



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:**గొల్లపూడిలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఘన నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలు, రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు లచ్చన్న అని కొనియాడారు. పదవులకు విలువ ఇవ్వకుండా సిద్ధాంతాల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. లచ్చన్న సేవలను గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించడం అభినందనీయమన్నారు.

# గౌతు లచ్చన్న ఆశయాల సాధనే నిజమైన నివాళి





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయం వద్ద ఆదివారం కార్యక్రమం జరిగింది.
టీడీపీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ.. లచ్చన్న కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదన్నారు.
తెలుగు ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు.
వెనుకబడిన వర్గాల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.
లచ్చన్న త్యాగాలు, సేవలు నేటి తరంతో పాటు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.
ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లచ్చన్నకు అందించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.
ప్రతి ఏటా జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తామని తెలిపారు.
కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిరియ జగదాంబ, సింగం వెంకన్న, ఇప్పిలి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.
బెజవాడ తిరుపతి గౌడ్, సర్వేపల్లి అమర్నాథ్ గౌడ్, పలగాని భాగ్యలక్ష్మి, ఇతర నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ఫిర్యాదుల వేదిక'

### ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఫిర్యాదుల స్వీకరణ




విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా నిర్వహించనున్నట్లు వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లోనూ ఫిర్యాదులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలపై ప్రజలు తమకు సమీపంలోని ప్రధాన లేదా జోనల్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు

# గుడివాడలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

### లచ్చన్న ఆశయాలను నేటి తరానికి అందించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:**టీడీపీ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 17వ వార్డులోని ఓల్డ్ సంతబజార్ రోడ్డులో ఉన్న లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు, బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'జోహార్ సర్దార్ లచ్చన్న' అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం లచ్చన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాలకు రాజకీయ, సామాజికంగా సముచిత స్థానం కల్పించాలన్నదే లచ్చన్న లక్ష్యమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత ప్రజాసేవ, సామాజిక న్యాయానికి ప్రాధాన్యమిస్తూ లచ్చన్న చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. గుడివాడలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, టీడీపీ నాయకులు లింగం ప్రసాద్, రామదేని వేణుబాబు, చేకూరు జగన్మోహన్‌రావు, దేవరపల్లి కోటి, సురగని సూరిబాబు, యార్లగడ్డ సుధారాణి, ఏడుకొండలు, మరీదు రోహిణికుమార్, మరీదు కరుణకుమారి, మద్దుకూరి ప్రభాకర్, సొంటి శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, సొంటి కోటయ్య, షేక్ మీరా షరీఫ్, సొంటి అయ్యప్ప, మానం రమేష్, జి.రమణ, ఎస్.రావులమ్మ, ఎండీ రఫీ, నాగరాణి, పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన దైదా కృష్ణ, కంటిపూడి పాపారావు, దైదా పుల్లయ్య కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గారు పంపిణీ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి కాలనీ ఇళ్ల మంజూరు, డ్రైనేజీల ఏర్పాటు, పుట్రేల రోడ్డు నుంచి కొత్త లక్ష్మీపురం--రాయగూడెం--కోకిలంపాడు చెరువు కట్ట రోడ్డు పునరుద్ధరణ కోరారు.లక్ష్మీపురం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెక్కడపు శ్రీనివాసరావు, బొల్లినేని నాగేంద్ర కుమార్ (నాగు), వేముల నరసింహారావు, బాలమర్తి అప్పారావు, కిన్నెర నాగరాజు, బాలమర్తి రాంబాబు, నల్లయ్య, లక్ష్మణరావు పాల్గొన్నారు.ఏసుపాదం, పుల్లారావు, వెంకటేశ్వరరావు, గోపి, మోరంపూడి వెంకన్న, మోరంపూడి రంగారావు, వెంకటేశ్వరరావు, బుజ్జిబాబు, భద్రయ్య, క్రిష్ణారావు, పుల్లారావు, రాజా తదితరులు హాజరయ్యారు.తెలుగుయువత నాయకులు దైదా వెంకట్, నాగరాజు, జొన్నలగడ్డ తేజ, సర్వేశ్వరరావు, కంటిపూడి బాబులు, నెంబర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృ ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# లచ్చన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి: మంత్రి పార్థసారథి








**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** ఆగస్టు 16: బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటం, అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి పార్థసారథి.. సామాజిక న్యాయం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం లచ్చన్న చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్య ప్రసాద్, సవిత, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై లచ్చన్నకు ఘన నివాళులర్పించారు.

# సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో వెల్లువెత్తుతున్న యాడ్స్

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:**ఆహార ఉత్పత్తులకు ప్రచారాన్ని నిర్వహించే సెలబ్రిటీలు, సోషల్ మీడి యా ఇన్‌ఫ్లూయెన్సర్లు అప్రమత్తంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారి టీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ) స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా సోష ల్ మీడియాలో ఆహార ఉత్పత్తుల వివరాలపై స్పష్టత లేకుండా సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు చేస్తూ ప్రజారోగ్యానికి హాని కలిగించేలా వ్యవహరిస్తుండడంపై ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ కీలక ఆదేశాలు జారీ చేసింది.ప్రచారం చేయాలని భావించే పదార్థం గురించి స్పష్టమైన అవగాహన ఉండాలని, ముఖ్యంగా తయారీకి వినియోగించిన పదార్థాలు, మోతాదు, దానిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలు తెలుసుకోవాలని స్పష్టం చేసింది. సోషల్ మీడియా ప్రభావం పెరిగిన తరువాత నిబంధనలు పాటించకుండా ఎంతోమంది ఆహార ఉత్పత్తులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. వాటిపై కనీస అవగాహన లేకున్నా లాభాపేక్షతో ప్రచారం చేయడం కారణంగా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీనిని కట్టడి చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తాజాగా హెచ్చరికలను జారీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

# ఏనుగుల సంచారం.. ప్రజలను అప్రమత్తం చేయండి: పవన్ కల్యాణ్

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16**జిల్లాల్లోని చంద్రగిరి సమీప ప్రాంతాల్లో ఏనుగుల సంచారం నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్సంబంధిత అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు డ్రోన్లను వినియోగించాలని, అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ గస్తీని మరింత పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏనుగులు సంచరించే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకోసం రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు కనిపించిన వెంటనే సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు.అటవీశాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బృందాలను మోహరించి ఏనుగుల కదలికలను పర్యవేక్షించాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు ఇచ్చారు. ఏనుగులను రెచ్చగొట్టకుండా, వాటికి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. చంద్రగిరి పరిసర గ్రామాల్లో ఏనుగుల సంచారంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏనుగులు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు.

# చాతుర్మాసం సందర్భంగా జైన్ దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ చిన్ని




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని జైన్ దేవాలయాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) సందర్శించారు. జైన్ మత ప్రముఖ స్వామీజీ పూజ్యశ్రీ జిన్ అగం మహారాజ్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. పవిత్ర చాతుర్మాసం సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎంపీ చిన్నికి జైన్ సమాజ పెద్దలు, నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా జైన్ మత సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై సమాజ ప్రతినిధులతో ఎంపీ చిన్ని ఆత్మీయంగా ముచ్చటించారు

# గౌర వెంకటరమణ మృతికి జంపాల సీతారామయ్య నివాళి



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌర శ్రీనివాసరావు తల్లి గౌర వెంకటరమణ ఆకస్మిక మృతికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య ఘనంగా నివాళులర్పించారు. శాంతినగర్‌లోని ఆమె నివాసానికి వెళ్లిన సీతారామయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వెంకటరమణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం గౌర శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మైలవరం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం

## చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో క్రీడలదే కీలకపాత్ర : ఎమ్మెల్యే గళ్లా మాధవి




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:**యువతను చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి, వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించే క్రీడా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆజాదీ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆమె సందర్శించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.పల్నాడు, గుంటూరు జిల్లాలకు చెందిన యువతతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారని, సాయంత్రం విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకుడు కొనిదె గోపికృష్ణ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిరంతరాయంగా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా యువతలో ఉత్సాహం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కొంతమంది యువత గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు బానిసలవుతున్న నేపథ్యంలో వారిని సన్మార్గంలో నడిపించేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. యువతను మంచి మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు.ఇలాంటి క్రీడా పోటీలను ప్రతి సంవత్సరం మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన నిర్వాహకులు, క్రీడాకారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# మచిలీపట్నంలో ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు మచిలీపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బీజేపీ నాయకులు సోడిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం లచ్చన్న చేసిన పోరాటం చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమన్నారు. లచ్చన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సెలవు రోజుల్లో పిల్లలపై తల్లిదండ్రుల నిఘా తప్పనిసరి: ఎమ్మెల్యే గద్దె రామమోహన్

## కృష్ణానదిలో ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు చిన్నారుల కుటుంబాలను పరామర్శించి రూ.30 వేలు అందజేత




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** తూర్పు నియోజకవర్గ పరిధిలోని కృష్ణలంక మెట్ల బజారు, పద్మావతి ఘాట్ దగ్గర శనివారం కృష్ణానదిలోకి దిగి మరణించిన ముగ్గురు పిల్లల మృతదేహాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదివారం పరామర్శించారు. తిగుళ్ళ తేజ, గద్దం జాషువా, వీసాం గౌతమ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.30 వేలు వారికి అందచేశారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ కృష్ణా నదిలో దిగి ముగ్గురు బాలురు మరణించడం చాలా బాధాకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల పాఠశాలలకు సెలవులు ప్రకటించిన రోజుల్లో పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, వారు ఏమీ చేస్తున్నారు అనే విషయాలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మరణించిన పిల్లల కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీను, కోలుకొండ రామమోహనరావు, గల్లా సుబ్బారావు, ఒడుగు రాజేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: డీఎస్పీ


**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాశీబుగ్గ డీఎస్పీ భవాని కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో బాలికల భద్రతకు చర్యలేవని అధికారులను ప్రశ్నించారు. ఆదివారం మందస మండలంలోని పట్టులోగాం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు బో?ధించి పలు ప్రశ్నలు అడిగితెలుసుకున్నారు. అనంతరం భద్రతా చర్యలపై ఆరాతీయగా పాఠశాలకు సీసీ కెమెరాలు లేవని విద్యార్థుల ద్వారా గుర్తించారు. ఉపాధ్యాయులను సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. పోలీసుశాఖ ద్వారా రెండురోజుల్లో రెండు గల్లా సుబ్బారావు, ఒడుగు రాజేష్, నాని తదితరులు పాల్గొన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

## మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోర్నల్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్‌ను తోర్నల్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ అంబాజీ, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు శివయ్య సామి, సతీష్‌తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేష్ కుమార్ షేట్కార్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. అనంతరం నాగేష్ కుమార్ షేట్కార్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## దోసపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం.. పాల్గొన్న ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని దోసపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు శ్రీమతి అపరంజి, భర్త సుధాకర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి, అపరంజి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సొంతింటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని, అపరంజి కుటుంబం నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోసపల్లి గ్రామ సర్పంచ్ బిరాదర్ దత్తు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో సాధన చేస్తే క్రీడల్లో ఉన్నత శిఖరాలు.

చిట్యాలలో తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్ష.. 50 మంది క్రీడాకారుల ప్రతిభ ప్రదర్శన.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** క్రీడల్లో ప్రతిభను పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తైక్వాండో ముఖ్య పరీక్షకుడు సుధాకర్ అన్నారు. చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం నల్లగొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వహించారు. చిట్యాల, రామన్నపేట, నార్కట్‌పల్లి మండలాలకు చెందిన 50 మంది క్రీడాకారులు పరీక్షకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎల్లో విభాగంలో 17 మంది, ఎల్లో వన్‌లో 6, గ్రీన్‌లో 9, గ్రీన్ వన్‌లో 4, బ్లూలో 5, బ్లూ వన్‌లో 5, రెడ్‌లో 2, రెడ్ వన్‌లో 2 మంది క్రీడాకారులు బెల్టులు సాధించారు. అనంతరం సుధాకర్ క్రీడాకారులకు బెల్టులను ప్రదానం చేశారు. వచ్చే నెలలో జరగనున్న ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే టోర్నమెంట్లను సద్వినియోగం చేసుకోవాలని, వాటికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరవుతూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తైక్వాండో కోచ్‌లు పి. పనీంద్ర కుమార్, పి. మల్లేశ్వరి పాల్గొన్నారు.


## వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

మినహాజ్ బుట్టు ఆధ్వర్యంలో నివాళులు.. నూతన మైనారిటీ మోర్చా కమిటీ సభ్యులకు సన్మానం



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షులు మినహాజ్ బుట్టు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మినహాజ్ బుట్టు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి గొప్ప రాజనీతిజ్ఞుడు, కవి, ప్రజానాయకుడిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని, అందరినీ కలుపుకుని ముందుకు సాగడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. సుపరిపాలన, దేశాభివృద్ధి కోసం వాజ్‌పేయి చూపిన మార్గంలో ముందుకు సాగుతామని తెలిపారు. పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారుల ప్రాజెక్టు వంటి ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం బీజేపీ సంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చాకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మైనారిటీ మోర్చా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న మేకల మధుసూదన్ రెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** ఉప్పల్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే ఉప్పల్ ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కమిటీ సభ్యులకు,గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ పట్టణ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన ఉప్పల్ గ్రామ దేవత నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు.

## రహేజా విస్తా అపార్ట్మెంట్స్‌లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని రహేజా విస్తా అపార్ట్మెంట్స్‌లో బోనాల పండుగ సంబరాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ వాసులు తొలిసారిగా బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తూ, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా రహేజా విస్తా అపార్ట్మెంట్స్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో అపార్ట్మెంట్ వాసులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## లక్ష్మణ్ తండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** దేవరుప్పుల మండలం లక్మణ్ తండలో గ్రామంలోని స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ బానోత్ సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం గల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుక 1947 ఆగస్టు 15 బ్రిటిష్ ల నుండి విముక్తి పొంది రోజును జాతీయ పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ భూక్యా జగన్ నాయక్ ,మాజీ సర్పంచ్ భూక్యా సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మైనారిటీ మోర్చా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. వీరేష్,పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు ఫకీర్,అనిల్,మాల్కి,సుజాత,గ్రామస్తులు మన్సి, దస్రు,రవీందర్,యశ్వంత్,దంజు,రెడ్యా, తదితరులు పాల్గొన్నారు

## నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి: బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీల ప్రత్యేక ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఉప్పల్, బీరప్పగడ్డ, చిల్కానగర్ ప్రాంతాల్లోని పలు దేవాలయాలను ఆమె సందర్శించారు. ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఆదర్శనగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయాలతో పాటు చిల్కానగర్‌లోని మైసమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నల్ల పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలను పీడిస్తున్న కష్టాలు, బాధలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, చల్లని తల్లి నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఇందనూరు రవీందర్ గౌడ్, బీజేపీ నాయకులు, మైనారిటీ మోర్చా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. మార్క శీను, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సకినాల

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 258 క్రిష్ణా సోమవారం 17- 08 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::: క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి ::::::** సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించిన కూటమి నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న గురించి వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ పీడిత ప్రజల అభ్యున్నతి కృషివలుడు సర్దార్ గౌతు లచ్చన్న

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులుగానూ,పీడిత ప్రజల అభ్యున్నతి కృషివలుడుగానూ సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని, సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా కూటమి నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి. సర్దార్ గౌతు లచ్చన్న ఐదు సార్లు శాసనసభ్యునిగా, ఒక విడత ఎమ్మెల్సీ , మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలందించారని వీరమల్లు నరసింహారావు సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలను గురించి గుర్తు చేశారు. పలువురు నాయకులు, సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు గురించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , పరసా విశ్వేశ్వరరావు , జనసేన మండలాధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు , బొర్ర శేషుబాబు , పోసిన పాండురంగరావు , పరసా ఏడుకొండలు, పలువురు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొని గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పించారు.

## అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**ఏలూరు జిల్లా ముదినేపల్లి;16/08/26. క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::::** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ అగ్రనేత, అజతశత్రువు అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ముదినేపల్లి మండల బి. జే. పి. పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీమతి సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ... అటల్ జీ భారత రాజకీయాల్లో విలువలు, నైతికత, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహోన్నత నాయకుడని కొనియాడారు. దేశ సమగ్రత, అభివృద్ధి, సుపరిపాలన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

ప్రధానమంత్రిగా వాజ్‌పేయి దేశ అభివృద్ధికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని, జాతీయ రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, గ్రామీణ రహదారుల అభివృద్ధి, టెలికాం రంగంలో సంస్కరణలు వంటి కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. దేశ భద్రతను బలోపేతం చేయడంలోనూ ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందన్నారు

అటల్ బిహారి వాజ్‌పేయి స్ఫూర్తిదాయకమైన జీవితం, దేశం పట్ల ఆయనకున్న అంకితభావం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన చూపిన గౌరవం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు భుజంగ వెంకట నరసింహారావు,మండల పార్టీ నాయకులు కొల్లిపర నాగరాజు,రెడ్డి నాగలక్ష్మి, నచ్చిరెడ్డి వెంకన్న, బండారు పాండురంగారావు, మీసాల సత్యనారాయణ,రెడ్డి తాతారావు, శామ్యూల్ తదితరులు పాల్గొని అటల్ జీకి ఘన నివాళులు అర్పించారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి నూతన కమిటీలు



**వేటపాలెం, ఆగస్టు 16 (క్రైం కౌంటర్):** వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి 2026--2028 సంవత్సరాలకు నూతనంగా ఎన్నికైన నాలుగు కమిటీల పరిచయ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మాజేటి వెంకట సుబ్బారావు, కార్యదర్శిగా కోడూరి రామకృష్ణ, కోశాధికారిగా బాపనపల్లి విప్రనారాయణ ఎన్నికయ్యారు. మహిళా సంఘం అధ్యక్షురాలిగా చుండూరి గాయత్రి, కార్యదర్శిగా అమరా సునీత, కోశాధికారిగా పోలిశెట్టి వంశీ ప్రియ బాధ్యతలు చేపట్టారు.వైశ్య సంఘం అధ్యక్షుడిగా పద్మనాభుని వెంకట లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా గొడవర్తి గణేష్, కోశాధికారిగా బాపనపల్లి రూపేశ్వరరావు ఎన్నికయ్యారు. విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షుడిగా పత్తి పార్థసారథి, కార్యదర్శిగా గొల్లపూడి వినోద్, కోశాధికారిగా అమరా మణికంఠ బాధ్యతలు స్వీకరించారు.అదేవిధంగా పీఆర్వోగా చుండూరి సురేష్ వ్యవహరించనుండగా, నాలుగు కమిటీలకు గౌరవాధ్యక్షుడిగా వల్లంపట్ల మురళీకృష్ణమూర్తి వ్యవహరించనున్నారు. నూతన కమిటీలు ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

**చీరాల, ఆగస్టు 16 (క్రైం కౌంటర్):** చీరాల మండలం దేవినూతల గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. గడ్డివాము అంటుకుని నిప్పురవ్వలు పడటంతో గొనబోయిన చిన్న అంకయ్య, గొనబోయిన పెద్ద అంకయ్య, గడ్డం చలపతిరావులకు చెందిన పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.విషయం తెలుసుకున్న వెంటనే రెడ్‌క్రాస్ అధ్యక్షులు, తహసీల్దార్ గోపీకృష్ణ సూచనల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో, జిల్లా శాఖ సహకారంతో బాధిత కుటుంబాలకు గృహోపకరణాలు, దుప్పట్లు, టార్పాలిన్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఛైర్మన్ బూదరాజు శశికిరణ్ మాట్లాడుతూ.. విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు రెడ్‌క్రాస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు, విపత్తుల సహాయక బృంద సభ్యులు డి.వి. రమణబాబు, చీరాల ఎం.సి. సభ్యులు పసుపుల వందనం, సంగాని ఏడుకొండలు, ఆఫీస్ ఇన్‌చార్జ్ నవనీతం, డీఎఫ్ఓ రాజేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద ఘటనపై సమాచారం అందించిన వడ్లమూడి సాయిని రెడ్‌క్రాస్ ప్రతినిధులు అభినందించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు



సంభవించినప్పుడు వెంటనే స్థానిక రెడ్‌క్రాస్ ప్రతినిధులకు సమాచారం అందించాలని వారు కోరారు.

## గౌతు లచ్చన్న ఆశయాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలి

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గౌతు లచ్చన్న 117వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఆదివారం ఉదయం వీఎంసీ అదనపు కమిషనర్ జనరల్ ఏ. రవీంద్రరావు, అధికారులు, సిబ్బందితో కలిసి గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం గౌతు లచ్చన్న చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లచ్చన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ప్రజాసేవలో అంకితభావం, పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాన్ని పాటించాలని సూచించారు.

## ప్రజలతో మమేకం కావడానికి టీడీపీ డోర్‌టూడోర్ కార్యక్రమం దోహదం





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** కొండపల్లి, తెలుగుదేశం పార్టీ డోర్-టు-డోర్ కార్యక్రమంలో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీ ఆంజనేయ నగర్, వడ్డే నగర్ ఏరియాల్లో ఆదివారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ.. ప్రజలకు అందుతున్న, అందని సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటున్నామని, ఏ కారణంగా పథకాలు కమిటీలు ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.అందడం లేదో అధికారులను అడిగి పరిష్కరిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు.స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, చాలామంది ఈ పథకంతో దేవాలయాలకు వెళ్లినట్లు సంతోషంగా చెబుతున్నారని జంపాల పేర్కొన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థి తల్లి ఖాతాకు రూ.15 వేలు చొప్పున అందజేశామని వివరించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని, ప్రతి ఇంటికి కనీసం మూడు, నాలుగు నిమిషాలు వెచ్చించి మాట్లాడుతున్నామని ఆయన చెప్పారు. హడావిడిగా కాకుండా ప్రతి ఇంటివారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమం కొంచెం నెమ్మదిగా సాగినా, నాయకులు, కార్యకర్తలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు పార్టీకి, ప్రజలకు మధ్య మరింత అనుబంధాన్ని పెంచుతాయని జంపాల విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కోయ నెహ్రూ, మాజీ ఎంపీటీసీ హైదర్, కార్యనిర్వాహక కార్యదర్శి మేడ శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు కమిటీలు ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మేడా ప్రభాకర్, నడకుదుటి విఘ్నేశ్వరరావు, లెఫ్ట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల స్పందన లభించిందని పార్టీ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్ మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్

### సహచరులు, బంధుమిత్రుల స్మృతులతో పుస్తకావిష్కరణ సభ --- మాస్‌లైన్ పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన మృతి, చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా చర్చిస్తూ "ఓ భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్" పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. చంద్రశేఖర్ సహచరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు వివిధ విప్లవ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన జీవితం, ఉద్యమ ప్రస్థానం, మృతి చుట్టూ నెలకొన్న సందేహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. చంద్రశేఖర్ మృతిని కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిళ్లు, చివరి దశలో చోటుచేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.



"మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి"

సభలో మాట్లాడిన పలువురు నాయకులు రాయల చంద్రశేఖర్ మృతిపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు, అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మృతి వెనుక వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలంటే సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేశారు.

ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులుపీ. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఏడు ప్రాంతాల్లో తిరుగుతూ విప్లవోద్యమంలో పనిచేశారని, ఆయన మృతిపై మైక్రో, మ్యాక్రో స్థాయిల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఉద్యమ జీవితంలోని వివిధ దశలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

"50 ఏళ్ల విప్లవోద్యమంలో డీ–క్లాసిఫికేషన్ జీవితం"

సతీష్ చందర్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ దాదాపు 50 సంవత్సరాల విప్లవోద్యమ జీవితాన్ని కొనసాగించారని, డీ–క్లాసిఫికేషన్ జీవితం గడిపిన వ్యక్తిగా ఆయన ప్రస్థానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టివేసే పరిస్థితులకు ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మాస్‌లైన్ పార్టీ వైఖరిపై ప్రశ్నలు

చంద్రశేఖర్ చివరి దశలో ఎదుర్కొన్న మానసిక పరిస్థితులపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ప్రదర్శించారు. మాస్‌లైన్ పార్టీతో ఆయనకు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, ఆయనను మానసికంగా కృంగదీసిన పరిస్థితులపై ప్రజెంటేషన్‌లో వివరించినట్లు సభ నిర్వాహకులు తెలిపారు.

రాయల చంద్రశేఖర్ సహచరి రాయల విమల మాట్లాడుతూ తనపై, తన భర్తపై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్ర వేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను, చంద్రశేఖర్ చివరి రోజుల్లో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

"కమ్యూనిస్టులంతా ఒక్కటై ఆలోచించాలి"

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మృతి విచారించదగినదని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వారంతా విభేదాలను పక్కనపెట్టి ఒకటై ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రానున్న కాలమంతా కమ్యూనిస్టులు దేనని పిడిఎస్‌ఈ నుండి వచ్చిన ఎందరో పెద్దపెద్ద పదవులకు ఉద్యోగాలకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు

"మృతి చెందిన నాటి నుంచి అపోహలు"

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించిన నాటి నుంచి అనేక రకాల అపోహలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. సభలో విడుదల చేసిన ఆడియో ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.

"పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి"

ఏకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రాయల విమల రచించిన పుస్తకం మాస్‌లైన్ పార్టీతో పాటు విప్లవ పార్టీలన్నింటినీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రశ్నిస్తోందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వ్యక్తుల జీవితాలు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలపై రాజకీయ సంస్థలు బాధ్యతగా సమీక్షించుకోవాలని సూచించారు.

మధు మాట్లాడుతూ చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా ఆయన కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మాస్‌లైన్ పార్టీ తన వైఖరిపై సమీక్షించుకోవాలని, తమకు ఎలాంటి తప్పు లేకపోతే ఈ సభకు హాజరుకాకపోవడానికి కారణమేంటో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.

"ఆత్మహత్యా? హత్యా? వాస్తవాలు వెలుగులోకి రావాలి"

సభలో కొంతమంది వక్తలు రాయల చంద్రశేఖర్ మృతిని "ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ రావాలంటే స్వతంత్ర, సమగ్ర విచారణ అవసరమని వారు పేర్కొన్నారు.

చంద్రశేఖర్‌ను బలహీనమైన పరిస్థితుల్లోకి నెట్టివేసిన కారణాలు, ఆయన ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్లు, పార్టీ అంతర్గత పరిణామాలు, కుటుంబంపై వచ్చిన ఆరోపణలు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని సభలో పలువురు డిమాండ్ చేశారు.

విప్లవోద్యమంలో చంద్రశేఖర్ పాత్రపై స్మరణ

రాయల చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించుకుంటూ పలువురు వక్తలు ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేసిన విధానాన్ని, ఉద్యమానికి అంకితమైన జీవితాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ఉద్యమానికే ప్రాధాన్యతనిచ్చిన ఆయనలాంటి కార్యకర్తల జీవితాలను చరిత్రలో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

పుస్తకావిష్కరణ సభ కేవలం ఒక పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంగా కాకుండా, రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన ఉద్యమ ప్రస్థానం, కుటుంబం ఎదుర్కొన్న పరిణామాలు, మృతి చుట్టూ నెలకొన్న అనుమానాలపై బహిరంగ చర్చకు వేదికగా మారింది.

నిజాలు వెలుగులోకి రావాలన్న డిమాండ్

చంద్రశేఖర్ మృతిపై ఎవరి ఆరోపణలు నిజమో, ఎవరి వాదనల్లో వాస్తవం ఉందో తేల్చాల్సింది సమగ్ర విచారణ ద్వారానేనని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని, విప్లవోద్యమంలోని సంస్థలు తమ వైఖరిని పునఃసమీక్షించుకోవాలని నాయకులు కోరారు.

రాయల చంద్రశేఖర్ జీవితం, మృతి చుట్టూ కొనసాగుతున్న చర్చకు ఈ పుస్తకావిష్కరణ సభ మరోసారి తెరతీసింది. ఆయన మృతి వెనుక అసలు వాస్తవాలు ఏమిటన్నది సమగ్రంగా వెలుగులోకి రావాలంటే నిష్పాక్షిక విచారణే కీలకమనే అభిప్రాయం సభలో బలంగా వినిపించింది.

ఈ కార్యక్రమంలో ఎస్పాల్ సృజన అజయ్ మనోజ్ బృందం అనేక విప్లవ గేయాల ఆలపించారు.

ఈ కార్యక్రమంలో ఉపన్యాసించిన వారు సిపిఐ పార్టీకి చెందిన భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం కు చెందిన బొంతు రాంబాబు ఐఎఫ్టియు జాతి నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి. పి ఓ డబ్ల్యు నాయకురాలు ఝాన్సీ. గౌరీ.పశ్య పద్మ, పీవీ శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్. కే వై రామచంద్రరావు, న్యూ డెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, ప్రముఖ కవి జీవన్ సార్, తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి రాయల చంద్రశేఖర్ అభిమానులు భక్త రామదాసు కళాక్షేత్రం లో పెద్ద ఎత్తున చేరుకోగా ఆయనకు ఘనమైన నివాళులర్పించారు.

# గొల్ల--కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం: బీఎస్పీ మునుగోడు ఇన్‌చార్జి ఐతరాజు అభేందర్

## నారాయణపురంలో దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద బీఎస్పీ నిరసన



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: :** ఎన్నికల వేళ గొల్ల--కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్రస్థాయిలో డిమాండ్ చేసింది. ప్రభుత్వం కాలయాపన ధోరణి వీడకపోవడం వల్ల గొల్ల--కురుమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐతరాజు అభేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ?మండల కేంద్రంలోని దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పెంపకందారులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. హామీల అమలులో జరుగుతున్న జాప్యం వారి జీవనోపాధిపై కోలుకోలేని దెబ్బతీస్తోందని విమర్శించారు. కేవలం ప్రకటనలకు పరిమితం కాకుండా, పెండింగ్‌లో ఉన్న పథకాలను క్షేత్రస్థాయిలో అమల్లోకి తెచ్చేందుకు స్పష్టమైన కాలపట్టికను (యాక్షన్ ప్లాన్) తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గొల్ల--కురుమల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి కత్తుల పరమేష్, మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల గిరి, ఉపాధ్యక్షుడు గొంది గళ్ళ కృష్ణ, గొల్ల--కురుమ సంఘం అధ్యక్షుడు బండారి నరసింహ, నాయకులు వెంకటేష్, శంకర్, రాజు, నరసింహ, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో శ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి ఊరేగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బండెల రాములు, పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలనగరం, బోగారం సర్పంచులు గర్దాస్ విక్రమ్, కోనూరు సాయికుమార్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, మందడి సాగర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, నాయకులు రవ్వ నరసింహ, మంటి లింగస్వామి, వరికుప్పల స్వామి, చిన్నపాక శ్రీనివాస్, రాస వెంకటేశ్వర్లు, యాదయ్య, దశరథ, రమేష్, శ్రీకాంత్, సాయి, భాస్కర్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్-ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:,:** ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ నూతన అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఇందులో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాట్లాడుతూ... వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా నిరంతరం పోరాడి, చివరకు అనుకున్న లక్ష్యాన్ని ముద్దాడిందని గుర్తుచేశారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్,?ఉపాధ్యక్షుడు ఆరుట్ల చందు, ప్రధాన కార్యదర్శి ఊదరి రాకేష్, ?కార్యదర్శి పుర్రు వంశీ,?సాంస్కృతిక కార్యదర్శి బోదుల సాయి కుమార్ లను ఎన్నుకున్నారు. ?ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



బోదుల లింగస్వామి, బోదుల స్వామి, బోదుల గణేష్, ఆరుట్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బోరంచ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,గ్రామస్తులు



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్‌ను పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ తో కలిసి బోరంచ గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, వార్డు సభ్యులు, శ్రీ నల్లపచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ మల్లయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత, యువకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగేష్ కుమార్ షేట్కార్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. సత్య ప్రకాష్, చల్ల అశోక్, కడారి శేఖర్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.అనంతరం నాగేష్ కుమార్ షేట్కార్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# 22 నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం
- సుబ్లేడులో షోయబుల్లా ఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం
- నియోజకవర్గాల వారీగా కొనసాగనున్న యాత్ర
- విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 22వ తేదీ నుంచి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర నిర్వహించాలని తలపెట్టినట్లు చెప్పారు. నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు, కవి షోయబుల్లా ఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని అయన విగ్రహం వద్ద నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. సుబ్లేడులో మొదలయ్యే ఈ పాదయాత్ర అక్కడి నుంచి నేరుగా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో కొనసాగుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని జర్నలిస్టులతో కలిసి సాగే ఈ పాదయాత్రకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలపాల్సిందిగా కోరారు. నియోజకవర్గాల వారీగా సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

# భరతనాట్యంలో అంజనా భారతి ప్రతిభ.. రేగోడ్ గ్రామానికి గర్వకారణం





క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: ఆందోల్ నియోజకవర్గంలో రేగోడ్ గ్రామానికి చెందిన అంజనా భారతి భరతనాట్యంలో ప్రతిభ కనబరుస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్నారు. లింగాపురం గ్రామానికి చెందిన జ్యోతి--అరవింద్ రావు దంపతుల కుమార్తె అయిన అంజనా భారతి చిన్న వయస్సు నుంచే భరతనాట్యంపై ఆసక్తి పెంచుకుని క్రమం తప్పకుండా సాధన చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన “తెలంగాణ తల్లికి వందనం--భరతనాట్య అభినందన” కార్యక్రమంలో సంప్రదాయ నృత్య వేషధారణలో అంజనా భారతి చేసిన భరతనాట్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఆమె ప్రతిభను పలువురు అభినందించారు. భవిష్యత్తులో భరతనాట్యంలో మరిన్ని ఉన్నత అవకాశాలు అందుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆకాంక్షించారు. అంజనా భారతి ప్రతిభ పట్ల రేగోడ్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# గుర్రం శ్రీధర్ స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే సదుద్దేశంతో గుర్రం శ్రీధర్ స్మారకార్థం, ఆయన కుమారుడు గుర్రం వేణు సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వృద్ధులు, మహిళలు, పిల్లలు సహా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.?ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులు హాజరై పలువురికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి నయం చేయవచ్చని వైద్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన కుటుంబంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి అవగాహన కల్పించింది.?ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్, చేనేత కార్మికుల సంఘం చైర్మన్ పిల్లలమర్రి శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు కోడెం రాములు, గుర్రం రామచంద్రం, గుర్రం కృష్ణ, బుట్టి కృష్ణ, బత్తుల శంకర్, గుర్రం ప్రమోద్ కుమార్, నర్సింహా, వినోభా కుమార్, సత్యనారాయణ, విశ్వనాథం, గుర్రం శ్రీనివాస్, చప్పిడి సంజీవ రెడ్డి, 




బుట్టి బాలరాజు, పారా శ్యామ్, కతుల సాయి తదితరులు పాల్గొన్నారు. తండ్రి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే సేవాఎంతసేపు చూసినా చూడాలనిపించేలా ఉన్నాయని వంశీధర్ రావు కొనియాడారు. కార్యక్రమం నిర్వహించిన గుర్రం వేణును పలువురు అభినందించారు.

# స్వాతి--రమేష్‌లను ఆశీర్వదించిన ప్రముఖులు.



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16:రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన కడారి భిక్షం--రేణుక యాదవ్ దంపతుల కుమార్తె స్వాతి--రమేష్ వివాహ వేడుకలు ఆదివారం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నూతన వధూవరులను గ్రామ పెద్దలు, నాయకులు, బంధుమిత్రులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకకు స్థానికం దినపత్రిక ఎడిటర్ కొండ మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చల్లా బిక్షం యాదవ్, కాంగ్రెస్ నాయకులు సల్ల సత్య ప్రకాష్, చల్ల అశోక్, కడారి శేఖర్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# స్కేటింగ్ లో అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్







క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: సత్య ప్రకాష్, చల్ల అశోక్, కడారి శేఖర్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.శ్రీరామ్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ సుమారు 150 మంది పాల్గొనడం 80నిమిషాలు ఆగకుండా స్కేటింగ్ చేస్తూనే ఇందులో భాగంగా వివిధ రకాల రెగ్యులర్ ఇన్ లైన్, కార్డు, ప్రొఫెషనల్ ఇన్ లైన్ రోలర్ బ్లేడ్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ కోచ్ శ్రీరామ్ కోచ్ కన్నా గౌడ్ కోచ్ మల్లేష్ వైభవ్ శ్రావణ్ పాల్గొన్నారు

# రుస్తుం ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన కల్వకుంట్ల వంశీధర్ రావు

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 16: సిద్దిపేట అస్తిత్వం రుస్తుం ఆర్ట్ గ్యాలరీని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న కుమారుడు కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ చిత్రకారుడు రుస్తుం ఆరోగ్య, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.గ్యాలరీలోని రుస్తుం చిత్రాలను, ముఖ్యంగా జానపద చిత్రకళను వంశీధర్ రావు ఆసక్తిగా పరిశీలించారు. రుస్తుం చిత్రాల్లో తెలంగాణ పల్లె వాతావరణం, సంస్కృతి, జీవన విధానం ప్రతిబింబిస్తున్నాయని ప్రశంసించారు. చిత్రాలను చూసిన సందర్భంగా తన స్వగ్రామం చింతమడకను గుర్తుచేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రుస్తుం రూపొందించిన రంగులమయమైన చిత్రాలు ఎంతసేపు చూసినా చూడాలనిపించేలా ఉన్నాయని వంశీధర్ రావు కొనియాడారు.






## సమంత సెన్సేషనల్ కామెంట్స్

స్టార్ హీరోయిన్ సమంత తిరిగి సినిమాల్లో ఫుల్ బిజీ కానున్నారు. నటిగా రాణిస్తూనే నిర్మాతగానూ సినిమాలు చేసి మెప్పిస్తున్నారు సమంత. ప్రస్తుతం సామ్ మా ఇంటి బంగారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 19న విడుదల కాబోతోంది. ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమా పై మంచి అంచనాలు క్రియేట్ చేశాయి. దాంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా అని ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ లోనూ సామ్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. వీలైనంత ఎక్కువగానే ఈ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు సమంత. తాజాగా తమిళనాడు సీఎం విజయ్ ను కూడా కలిసింది సమంత. విజయ్ సమంత కలిసి కత్తి, పోలీసోడు, అదిరింది సినిమాల్లో నటించారు. ఈ మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి.ఇదిలా ఉంటే తాజాగా సమంత రెబల్ స్టార్ ప్రభాస్ పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. ఒకప్పుడు ఉమెన్ సెంట్రిక్ జోనర్ సినిమాలు అంటే ఒకే జానర్‌లో మాత్రమే ఉండేవని, వాటిలో ఆడవాళ్లు ఏంజెల్లా ఉండాలని, మంచితనం, త్యాగం, సున్నితమైన లక్షణాలను కలిగి ఉండాలని ఓ నియమం ఉండేదని సమంత అన్నారు. అలాంటి పాత్రల ద్వారా కేవలం సామాజిక సందేశాలు మాత్రమే వచ్చేవని, అయితే ఇప్పుడు ఆ ట్రెండ్ మారుతోందని, మహిళలు యాక్షన్ సినిమాలకు కూడా సిద్ధమవుతున్నారని సమంత చెప్పుకొచ్చింది. హీరోయిన్స్ కూడా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను చేయగల సత్తా ఉందని సామ్ తెలిపింది. ఈ విషయంలో ఆమె స్టార్ హీరో ప్రభాస్‌ను ఉదాహరణగా చూపించింది."ప్రభాస్ చేయి పెడితే చాలు.. 100 కోట్లు వస్తాయి" అని అంటూనే, ప్రభాస్ మొదటి సినిమా నుండే ఈ స్థాయికి రాలేదని, దాదాపు పదేళ్ల పాటు దర్శకులు, రచయితలు నిరంతరం కృషి చేసి, ఆయన్ను ఈ స్థాయికి ఎలివేట్ చేశారని, ఆయన చేతిపెడితే జనం చచ్చిపోతారనేంత స్టార్‌డమ్‌ను నిర్మించారని సమంత చెప్పుకొచ్చింది. అదేవిధంగా, హీరోయిన్స్ కూడా ఈ ప్యాడింగ్ నిరంతరం అందిస్తే, వారు కూడా మెల్లిమెల్లిగా ఒక స్థాయికి చేరుకోగలరని సమంత తెలిపింది. మొదటి సినిమాలో తాము చేతి పెడితే ప్రేక్షకులు కొట్టవచ్చని, కానీ నిరంతరం ప్రయత్నం చేసి, మద్దతు అందిస్తే లేడీ యాక్టర్స్ కూడా భారీ విజయాలు సాధిస్తారని సమంత పేర్కొంది.



## ఉదయాన్నే ఓ గ్లాసు తాగితే శరీరంలో ఊహించని మార్పులు..



వామును అద్భుతమైన మసాలా దినుసుగా పేర్కొంటారు.. వాము మన భారతీయ వంటశాలల్లో సులభంగా లభించే ఒక సాధారణ పదార్థం. అయితే దీని ఆరోగ్య ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. వేల సంవత్సరాల క్రితం ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచారి వామును వాత పిత్త నాశకారినిగా వర్ణించారు. దీని అర్థం వాము శరీరంలో వాత దోషం (గ్యాస్), పిత్త దోషం (ఎసిడిటీ) వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఈ దోషాలు శరీరంలో అసమతుల్యతకు కారణమై అనేక అనారోగ్యాలకు దారితీస్తాయి.. అలాంటి సమస్యలకు వాము నీరు అద్భుతంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద దృక్పథం: వాత, పిత్త దోషాల నివారణ

వాత దోషం వల్ల కడుపులో గ్యాస్, శరీర నొప్పులు, మోకాళ్ళ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. పిత్త దోషం ఎసిడిటీకి దారితీసి కడుపులో మంట, త్రేపులు, కడుపు నొప్పి, నులిపురుగులు, డయాబెటిస్, గుండె సమస్యలు, హై బ్లడ్ ప్రెజర్ వంటి 80 శాతం అనారోగ్యాలకు కారణమవుతుంది. వాము ఈ వాత పిత్త దోషాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది, తద్వారా అనేక రోగాల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

వాము నీటితో బరువు తగ్గడం

బరువు తగ్గాలని కోరుకునే వారికి వాము ఒక అద్భుత ఔషధం.. రాత్రి నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా వామును నానబెట్టి, ఉదయం బ్రష్ చేయకుండానే ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగాలి. వాము గింజలను నమిలి మింగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం ద్వారా ఒక నెలలో 5 నుండి 10 కిలోల బరువు తగ్గుతారు. ఇది పొట్టలోని కొవ్వును తగ్గించి, శరీరాన్ని సన్నబరచడంలో తోడ్పడుతుంది.జీర్ణ సమస్యలకు వాము పరిష్కారం

గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం, ఎలాంటి కడుపునొప్పి సమస్యకైనా వాము అద్భుతమైన ఔషధం. రాత్రి నానబెట్టిన వాము నీళ్ళను ఉదయం కొద్దిగా వేడి చేసి, అందులో చిటికెడు బ్లాక్ సాల్ట్ కలిపి తాగడం వల్ల ఈ సమస్యలన్నీ నయమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

దయాబెటిస్ నియంత్రణలో వాము పాత్ర

ఉదయాన్నే వాము నీళ్లు తాగడం వల్ల దయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రక్తంలోని షుగర్‌ను శక్తిగా మార్చుతుంది. ప్యాంక్రియాస్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గి, రక్తంలో షుగర్ స్థాయి పెరుగుతుంది. వాము నీటిని తాగడం ద్వారా ప్యాంక్రియాస్ పనితీరు మెరుగుపడి.. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా షుగర్ కంట్రోల్ అవుతుంది. దయాబెటిస్ అనేది జీవితకాలం మందులు వాడాల్సినంత పెద్ద అనారోగ్యం కాదని, ఆయుర్వేద పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సులభంగా తగ్గించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పుల నివారణ

కీళ్ల నొప్పులు,మోకాళ్ల నొప్పులు సాధారణంగా పిత్త దోషం వల్ల శరీరంలో ఎసిడిటీ పెరిగి, యూరిక్ యాసిడ్ చేరడం ద్వారా వస్తాయి. ఈ యూరిక్ యాసిడ్ పాదాలలో, అరికాళ్ళలో చేరి నొప్పులకు కారణమవుతుంది. వాము శరీరంలోని ఎసిడిటీని తగ్గించి, యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. టీ, మసాలా, కారం ఎక్కువగా ఉండే ఆహారాలను తగ్గించి, వాము నీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. తీవ్రమైన నొప్పులకు ఆయుర్వేద చికిత్స తీసుకోవడం మంచిది.

ఆహారపు అలవాట్లు -- జీవనశైలి మార్పులు

వాము ప్రయోజనాలతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం కూడా చాలా ముఖ్యం. రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించి, అల్యూమినియం, నాన్-స్టిక్ పాత్రలకు బదులుగా లోహ లేదా మట్టి పాత్రలను ఉపయోగించడం మంచిది. సాత్విక ఆహారం తీసుకోవాలి. రోజువారీ ఆహారంలో 50% ఉడికించిన కూరగాయలు -- పండ్లు ఉండేలా చూసుకోవాలి. రెస్టారెంట్ ఫుడ్స్, ఫ్రై ఐటమ్స్‌ను తగ్గించి, వీలైనంత వరకు పచ్చి సలాడ్స్ తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం, 50% పచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మంచి ఆహారం -- వాము వంటి సంప్రదాయ ఔషధాల వినియోగం మిమ్మల్ని ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతుంది.

వామును నేరుగా తినొచ్చు.. అంతేకాకుండా రాత్రి పూట నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగొచ్చు.. ఇంకా వేడి నీటిలో మరిగించి తీసుకోవచ్చు..

## ఇవి వాడితే సంపూర్ణ ఆరోగ్యం వాళ్ల సొంతం



స్త్రీలు సాధారణంగా హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఆయుర్వేదంలోని మూలికలు నరాల వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఈ మూలికలు సహజంగా శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. అశ్వగంధ ఒత్తిడిని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది ఒక శక్తివంతమైన అడాప్టోజెన్, ఇది శరీరంలోని కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. నరాల వ్యవస్థను స్థిరీకరించి, ఉత్సాహాన్ని పెంచుతుంది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరును మెరుగుపరుస్తుంది.అశ్వగంధను టీ రూపంలో తీసుకోవడం లేదా మూలికల జాం రూపంలో వాడటం వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. భావోద్వేగ సమతుల్యతను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. శతావరి స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడటంలో రాణిగా పేరుగాంచింది. పీసీఓఎస్, సంతానలేమి సమస్యలతో బాధపడే మహిళలకు ఇది గొప్ప ఔషధం. రుతువిరతి దశలో ఉన్న వారికి కూడా శతావరి ఎంతో సహాయపడుతుంది. ప్రసవానంతరం పాలిచ్చే తల్లులకు ఇది పాలు పెరగడానికి తోడ్పడుతుంది. హార్మోన్ల అసమతుల్యతను సరిచేయడం, అండాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి పనులను ఇది సమర్థవంతంగా చేస్తుంది. రుతుచక్రాలను క్రమబద్ధీకరించడానికి, పీరియడ్స్ సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడానికి శతావరి టీ తాగడం మంచిది.

జీవనశైలిలో మూలికల పాత్ర

తులసి ప్రతి భారతీయ ఇంట్లో ఉండే శక్తివంతమైన ఔషధం. ఇది ఒత్తిడిని, ఆందోళనను సహజంగా తగ్గిస్తుంది. సెరోటోనిన్ అనే సంతోషాన్నిచ్చే హార్మోన్ విడుదలయ్యేలా చేసి మనసును ఉల్లాసంగా ఉంచుతుంది. వాత, కఫ దోషాలను నియంత్రించి మూడ్ స్వింగ్స్‌ను అరికడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడటం తులసి ప్రత్యేకత. ఈ మూలికలను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఈ మూడు మూలికలు హార్మోన్లను ఆధీనంలో ఉంచడమే కాకుండా, కడుపు సంబంధిత ఇబ్బందులను తొలగించి, రాత్రి వేళ మంచి నిద్రను ప్రసాదిస్తాయి.

ఇవి సురక్షితమైనవి కాబట్టి నిరభ్యంతరంగా రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవచ్చు. వీటిని క్రమం తప్పకుండా పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం సాధ్యమే. నిత్యం వీటిని వాడటం ద్వారా శరీరంలో మార్పులను గమనించవచ్చు. శరీరంలో శక్తి పెరగడం, మనసు ప్రశాంతంగా ఉండటం వంటి అనుభూతులు కలుగుతాయి. ఆయుర్వేదంలోని ఈ అద్భుతమైన మూలికల సహాయంతో మహిళలు తమ ఆరోగ్యాన్ని సంతోషంగా కాపాడుకోవచ్చు. ఇవి కేవలం ఔషధాలు మాత్రమే కాకుండా, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకాలు. ప్రతి మహిళ తమ దైనందిన జీవితంలో వీటిని చేర్చుకోవడం ఎంతో మేలు.

## ఖర్జూరాలు అంటే మీకు మహా ఇష్టమే..



ఖర్జూరం అనేకమందికి ప్రీతిపాత్రమైన ఆహారం. అయితే, దానిని కొనుగోలు చేసేటప్పుడు గడువు తేదీని తనిఖీ చేయాల్సిన ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలి. ఇటీవల గడువు ముగిసిన ఖర్జూరాలను ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు గుర్తిస్తున్న ఘటనలు కూడా చూస్తున్నాం. దీంతో ఖర్జూరం ప్రియులలో కొంత ఆందోళన కలిగించింది. మరి గడువు ముగిసిన ఖర్జూరాన్ని ఎలా గుర్తించాలి? అలాంటి ఖర్జూరం తింటే కలిగే ప్రమాదాలేమిటి? ఖర్జూరం దిగుమతిపై వివరాలు పరిశీలిస్తే, వరల్డ్ బ్యాంక్ వరల్డ్ ఇంటిగ్రేటెడ్ ట్రేడ్ సొల్యూషన్ 2023 డేటా ప్రకారం, ప్రపంచంలోనే అత్యధికంగా ఖర్జూరాన్ని దిగుమతి చేసుకునే దేశం భారత్. ఏటా 2000 కోట్ల రూపాయలకు పైగా విలువైన ఖర్జూరాన్ని భారత్ వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 45% యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే వస్తుంది. ఇరాక్, ఇరాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఖర్జూరంలో ఉండే తీయదనం, డ్రైనెస్, తేమ వంటి లక్షణాల ఆధారంగా వాటిని వివిధ రకాలుగా విభజిస్తారు.ఖర్జూరాలను ఎంతకాలం సురక్షితంగా నిల్వ చేయవచ్చు లేదా తినవచ్చు అనే దానిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ఎటువంటి నిర్దిష్ట సూచనలు చేయలేదు. అయితే, సాధారణంగా ఖర్జూరం స్వభావం, నిల్వ పద్ధతులను బట్టి ఆరు నెలల నుంచి గరిష్టంగా ఒక సంవత్సరం వరకు నిల్వ చేసి తినవచ్చని అధికారులు చెబుతున్నారు. ఖర్జూరం డ్రై ఫ్రూట్స్ కావడంతో, దిగుమతి అయినప్పటి నుంచి ఒక సంవత్సరం వరకు కాలాన్ని లెక్కించి, దాని ప్రకారం ప్యాకింగ్ తేదీ, ఎక్స్పైరీ తేదీని ప్యాకెట్లపై ముద్రిస్తారు. ఈ సమయం కంటే ఎక్కువ కాలం నిల్వ ఉంచితే, అవి సహజంగానే చెడిపోతాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. అటువంటి ఖర్జూరంలో పురుగులు, ఇతర కీటకాలు పెరిగి, వాటిని తిన్నవారు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఖర్జూరంలోని పోషకాల గురించి పోషకాహార నిపుణులు సైతం కొన్ని సూచనలు ఇస్తున్నారు. ఖర్జూరంలో విటమిన్ బి6, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, చక్కెర వంటి పోషకాలు ఉంటాయి. అయితే, గడువు ముగిసిన ఖర్జూరంతో అనేక హానికరమైన ప్రమాదాలున్నాయి. ఖర్జూరాలు చెడిపోయినట్లు సాధారణంగా కంటికి కనిపించకపోవడమే ప్రధాన సమస్య. అధిక వేడి, అధిక తేమ ఉన్న ప్రదేశాలలో ఖర్జూరం వంటి అన్ని సహజ ఆహార పదార్థాలకు బూజు పడుతుంది. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యే అఫ్లాటాక్సిన్‌ను ఉత్పత్తి చేసే మైకోటాక్సిన్‌లను కలిగి ఉంటుంది, ఇది నేరుగా కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ఫంగస్ అభివృద్ధి చెందే అవకాశం ఎక్కువ. ఎక్కువ బూజు పట్టిన ఖర్జూరం తిన్న కొందరికి వాంతులు, తల తిరుగుతున్నట్లు అనిపించవచ్చని నిపుణులు తెలిపారు. కొన్ని ఖర్జూరాలకు ముదురు నలుపు రంగు రావడానికి, అవి చెడిపోకుండా ఉంచడానికి సల్ఫేట్లను కలుపుతారని కొన్ని అధ్యయనాల్లో తేలింది. ఈ సల్ఫేట్ విచ్ఛిన్నమైనప్పుడు, అది ఆస్తమా, అలర్జీలకు కారణం కావచ్చుట. కాబట్టి, ప్యాకెట్లపై ఉండే లేబుళ్లను జాగ్రత్తగా గమనించి, గడువు తేదీని నిర్ధారించుకున్న తర్వాతే ఖర్జూరం కొనుగోలు చేయడం మంచిది. వినియోగదారులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.